- అందమైన యువతీయువకులతో జాగ్రత్త: చైనా హెచ్చరిక
- ఉ.కొరియాలో వరదలను అడ్డుకోని 30 మందికి ఉరిశిక్ష
- ఉగ్రవాదుల చేతుల్లోకి నాటో ఆయుధాలు!
- వెయ్యి పేజీల ఫిర్యాదు పత్రాలతో పొర్లుదండాలు
- నిద్రపోతే రూ.10 లక్షల స్టైపెండ్: వేక్‌ఫిట్

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ



ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

NAMASTE TELANGANA




## ఇక 9 క్యారెట్ల బంగారం!

గొలుసు దొంగతనాలు పెరుగుతున్న క్రమంలో త్వరలో తీసుకొచ్చే యోచనలో కేంద్రం › 7

10 గ్రాముల ధర రూ. 25 వేల నుంచి రూ. 30 వేలు


గురువారం THURSDAY 5.9.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 72 ‖ వెల (Price) రూ.6.50 | ఉపాధ్యాయ దినోత్సవం


గురువారం, సూర్యోదయం: 6-03, సూర్యాస్తమయం: 6-26. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం శుక్ల పక్షం తిథి: విదియ పగలు 12-22 వరకు. నక్షత్రం: ఉత్తరఫల్గుణి ఉదయం: 6-13 వరకు, తదుపరి హస్త. వర్జ్యం: పగలు 3-46 నుంచి సాయంత్రం 5-34 వరకు. రాహుకాలం: పగలు 1-47 నుంచి పగలు 3-19 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-10 నుంచి ఉదయం 11-00 వరకు, పగలు 3-07 నుంచి పగలు 3-57 వరకు. అమృతకాలం: రాత్రి 2-37 నుంచి రాత్రి 4-26 వరకు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# రగులుతున్న జైనూర్

## విధ్వంసానికి దారితీసిన ఆదివాసీల బంద్

## మహిళపై దాడి చేసిన నిందితుడి ఇంటికి నిప్పు

- ఆ ఇంటి సమీపంలోని మరో 4 ఇండ్లు దగ్ధం
- జైనూర్‌లో 50కి పైగా దుకాణాలు బూడిద
- పదుల సంఖ్యలో వాహనాలు ధ్వంసం
- 1/70ని అమలు చేయాలని డిమాండ్
- ఇతరులను వెళ్లగొట్టాలని పోలీసులకు వినతి
- ఆయుధాలు, కర్రలతో దిగిన ప్రత్యర్థి వర్గం
- ఆందోళనకారులను చెదరగొట్టిన పోలీసులు
- జైనూర్ మండల కేంద్రంలో 144 సెక్షన్
- పోలీసుల కస్టడీలో ఆటో డ్రైవర్
- బాధిత మహిళకు ప్రభుత్వ ఖర్చుతో చికిత్స
- లక్ష పరిహారం అందజేత: ఎస్పీ వెల్లడి

నమస్తే తెలంగాణ న్యూస్ నెట్‌వర్క్, సెప్టెంబర్ 4: ఆదివాసీ మహిళపై ఓ వర్గానికి చెందిన ఆటోడ్రైవర్ జరిపిన అమానుష దాడి కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో అగ్గి రాజేసింది. ఆదివాసీ మహిళపై లైంగికదాడి, హత్యాయత్నానికి పాల్పడిన ఆటో డ్రైవర్ ఇంటికి ఆదివాసీ ఆందోళనకారులు నిప్పు పెట్టారు. జైనూర్ మండలం కాశీపటేల్‌గూడలో జరిగిన ఈ ఘటనలో ఆ ఇంటి పక్కనున్న మరో నాలుగు ఇండ్లు కూడా దగ్ధమయ్యాయి. మండల కేంద్రంలో ఆదివాసీలు ఓ ప్రార్థనా మందిరంలోకి చొచ్చుకెళ్లి దానిని ధ్వంసం చేశారు. జైనూర్ ప్రధాని రహదారిపై ఉన్న వ్యాపార సముదాయాలను › 11వ పేజీలో



## పోలీసులు ఏం చేస్తున్నట్టు?

- వరుసగా అవాంఛనీయ సంఘటనలు
- తొక్కిపెడుతున్న పోలీస్ ఉన్నతాధికారులు › 11
- రాష్ట్రంలో పట్టుతప్పుతున్న శాంతిభద్రతలు
- పదేండ్లలో ఎన్నడూ లేనంతగా వర్గవైషమ్యాలు
- సీఎం సహా ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం
- నెలరోజుల్లో వరుసగా 4 మతపరమైన ఘటనలు



కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని జైనూర్‌లో దగ్ధమవుతున్న వ్యాపార సముదాయాలు. (ఇన్‌సెట్‌లో) ధ్వంసమైన బైకులు

- బురదలోనే బతుకు వెత



వర్షాలు కాస్తంత తెరిపినివ్వడంతో ఊపిరి పీల్చుకున్న ఖమ్మం వాసులు ఇంట్లోకి చేరిన బురద, చెత్తాచెదారాన్ని బుధవారం శుభ్రం చేసుకుంటూ కనిపించారు. నీళ్లు పోయినా వీధులన్నీ ఇంకా బురదమయంగానే దర్శనమిస్తున్నాయి

- ట్రాక్టర్ బియ్యం పారబోత



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం సీతారాంతండాలో వరద నీటిలో తడిసి మురిగిపోయిన బియ్యాన్ని పారబోసేందుకు ట్రాక్టర్‌లో తీసుకెళ్తున్న జీపీ సిబ్బంది

# 4 రోజులైనా నరకమే!

## అందని సర్కారు సాయం.. వరద బాధితుల దైన్యం

- ముఖ్యమంత్రి చెప్పిన 10 వేలు అందలేదు
- మురుగులోనే మగ్గుతున్న బతుకులు
- ఇంకా చీకట్లోనే ముంపు ప్రాంత కాలనీలు
- నిత్యావసరాల పంపిణీ అక్కడక్కడే
- ఖమ్మంలో 'మున్నేరు' బాధితుల అరిగోస
- జలదిగ్బంధంలో చిక్కుకున్న ఏడుగురు
- ఒకరు గల్లంతు.. ఆరుగురు సురక్షితం
- మానుకోటలోనూ మారని పరిస్థితులు
- నేడు బంగాళాఖాతంలో అల్పపీడనం
- తెలుగు రాష్ట్రాలకు మరో వర్ష సూచన
- వాతావరణశాఖ ఆరెంజ్, ఎల్లో అలర్ట్ జారీ

ఖమ్మం, సెప్టెంబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): ఖమ్మం జిల్లా మున్నేరు పరీవాహక ప్రాంతాల ప్రజలకు ఇంకా వరద కష్టాలు తీరనేలేదు. ఇంట్లోని వస్తువులన్నీ కొట్టుకుపోయి, ఇంటి నిండా బురద పేరుకుపోయినా అంతులేని ఆవేదనను దిగమింగుకుంటూ ఇళ్లను శుభ్రం చేసుకుంటున్నారు. కాలనీలన్నీ చీకట్లోనే మగ్గిపోతున్నాయి. సర్కారు సహాయ సహకారాలు అందక వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇస్తామన్న రూ.10 వేల సాయం అందనే లేదు. ప్రధాన వీధుల్లోకి ట్యాంకర్లు వస్తున్నా లోపలి ప్రాంతాల్లోకి, కాస్త ఇరుకైన సందుల్లోకి వెళ్లడం లేదు. దీంతో ముంపు ప్రాంతాలైన గణేశ్‌నగర్, మాణిక్యనగర్, బొక్కలగడ్డ, మోతీనగర్ తదితర ప్రాంతాల్లో నాలుగు › 3వ పేజీలో

- మంత్రి పొంగులేటి నిలదీత




- వరదలు తగ్గిన నాలుగు రోజులకొస్తారా? అని ప్రశ్న
- సొంత నియోజకవర్గంలోనే ఎదురైన వ్యతిరేకత
- న్యాయం చేసే వరకు కారును కదలనివ్వబోమని పట్టు
- కాలనీలోకి వెళ్లకుండానే వెనుదిరిగిన మంత్రి › 10

# సినిమా ఫంక్షన్ మూడ్‌లో సీఎం!

## నిండా మునిగిన ఖమ్మం

- శనివారం రాత్రే రాష్ట్రానికి భారీవర్ష సూచన
- ఆదివారం ఉదయం నుంచే జిల్లాల్లో కుంభవృష్టి
- పర్యవేక్షణను పట్టించుకోని సీఎం రేవంత్‌రెడ్డి
- బాలకృష్ణ ఫంక్షన్‌కు హాజరయ్యేందుకు తయారు
- లైవ్ టెలికాస్ట్ విషయంలో నిర్వాహకులు, సావీ మీడియా మధ్య గొడవ.. సీఎం 'హర్ట్' › 10
- చంద్రబాబు రాకపోవడంతో ఫంక్షన్‌కు దూరం



# బాధితులకు బాసటగా బీఆర్‌ఎస్ నేతలు

- ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల నెల వేతనం విరాళం
- బాధితులను అండగా నిలవాలని కేసీఆర్ నిర్ణయం

## రేవంత్‌వి కక్షసాధింపు రాజకీయాలు

- ప్రతీకారమే తప్ప పాలనపై పట్టు లేదు
- సీఎం వైఫల్యానికి వరదలే ఉదాహరణ
- రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు ధ్వజం › 3



# అంగుళం ఆక్రమించినా వెంటనే కూల్చి పారేయండి

## బీఆర్‌ఎస్‌పై దాడి చేస్తే ఖమ్మం ప్రజల బాధలు తీరుతయా?

- మీ ప్రభుత్వమే ఉందిగా, విచారణ జరిపించండి
- మా దవాఖాన ఖమ్మంకు ఉత్తర దిక్కున ఉన్నది.. దానికీ, మున్నేరు వరదలకు సంబంధమే లేదు
- ప్రభుత్వ భూమిలోనే పొంగులేటి ఎస్‌ఆర్ గార్డెన్
- వక్ఫ్‌బోర్డు భూముల్లో మరో మంత్రికి విల్లాలు
- మంత్రుల ఆక్రమణలను ఎప్పుడు కూలుస్తరు?
- సర్కార్‌కు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ సవాల్

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (నమస్తే తెలంగాణ): తాను ఇంచు ప్రభుత్వ భూమిని ఆక్రమించినా కూల్చేయండి అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నందున విచారణ జరిపి తొలగింపు చర్యలు చేపట్టవచ్చని పేర్కొన్నారు. బుధవారం ఆయన బీఆర్‌ఎస్ ప్రధాన కార్యాలయం తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఖమ్మం పర్యటన సందర్భంగా › 2వ పేజీలో

## ఏ బ్యాంక్‌నుంచైనా పింఛన్


- కేంద్రీకృత పెన్షన్ పేమెంట్ సిస్టమ్‌కు ఆమోదం › 8
- జనవరి 1 నుంచి అమల్లోకి
- కేంద్ర మంత్రి మాండవీయ

## మీరేమీ రాజు కాదు!

- ఇది ఫ్యూడల్ వ్యవస్థ అంతకంటే కాదు › 7
- సీఎం అయితే ఏం చేసినా చెల్లుతుందా?
- ఐఎఫ్‌ఎస్ అధికారి పోస్టింగ్ విషయంలో ఉత్తరాఖండ్ సీఎం ధామీకి సుప్రీం తలంటు

## ఇసుక ధరలకు మళ్లీ రెక్కలు

- 2200కు చేరిన టన్ను ధర › 13
- వర్షాలతో నిలిచిన సరఫరా



# కాంగ్రెస్‌లో హైడ్రా చిచ్చు

## ముఖ్యమంత్రి నిర్ణయంపై సొంత పార్టీలోనే వ్యతిరేకత

### రేవంత్‌రెడ్డిపై మంత్రులు, ఎమ్మెల్యేల గుస్సా.. పార్టీలో రెండు గ్రూపులుగా విడిపోయిన నేతలు

- పార్టీలో కీలక నేతలు టార్గెట్‌గా రేవంత్ పావులు
- వాళ్లను లొంగదీసుకొనేందుకు 'హైడ్రా' ఎత్తులు
- హైడ్రా పేరుతో ఇతర పార్టీ నేతలకు బెదిరింపులు
- తనకు చెప్పడం లేదని సీనియర్ మంత్రి కినుక
- ఢిల్లీ చేరిన పంచాయితీ.. అధిష్ఠానానికి ఫిర్యాదులు
- సీఎం రేవంత్‌కు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఫోన్
- రాష్ట్రంలో ఏం జరుగుతున్నదంటూ మొట్టికాయలు
- సొంత పార్టీపైనే సీనియర్ నేత పల్లం రాజు విమర్శ



హైదరాబాద్, సెప్టెంబర్ 4(నమస్తే తెలంగాణ): హైడ్రా వ్యవహారం కాంగ్రెస్ పార్టీలో కాకరేపుతున్నది. పెద్దల భవనాల కూల్చివేతతో మొదలైన హైడ్రా బుల్డోజర్ ఇప్పుడు సామాన్య జనంపైకి దూసుకురావటంతో పార్టీలో చర్చనీయాంశమైంది. ఈ నిర్ణయం పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత పెంచుతున్నదనే ఆందోళన పార్టీవర్గాల్లో వ్యక్తమవుతున్నది. పార్టీకి చెందిన మెజార్టీ నేతలే హైడ్రాపై పెదవి విరుస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు పార్టీలో చర్చ జరుగుతున్నది. ఒక్కొక్కరుగా గళం విప్పుతున్నారు. ఇప్పటికే పలువురు సీనియర్ మంత్రులు ఈ వ్యవహారంపై నేరుగా › 2వ పేజీలో




## 'కోర్టు ఆదేశాలా.. డోంట్‌కేర్'

- న్యాయస్థానాల స్టేలను సైతం లెక్కచేయని రేవంత్ సర్కార్
- సంచలనంతో ప్రజల దృష్టి మరల్చేందుకే కూల్చివేతల పర్వం
- నాడు అయ్యప్ప సొసైటీ కూల్చివేతల సమయంలో ఓ నీతి
- ఇప్పుడు సీఎం కుర్చీలో కూర్చున్న తర్వాత బుల్డోజర్ రీతి › 2
- ఒక్క కాంగ్రెస్ నేత అక్రమ నిర్మాణం జోలికీ వెళ్లని ప్రభుత్వం
- గండిపేట ఎఫ్‌టీఎల్‌లో నిక్షేపంగా పల్లంరాజు అక్రమ నిర్మాణం
- హైడ్రా కూల్చివేసిందంటూ సీఎం, బాకాపత్రిక తప్పుడు ప్రచారం



గద్వాల కలెక్టరేట్ ఎదుట గురుకుల పాఠశాల పార్ట్‌టైమ్ ఉద్యోగుల నిరసన

# రాత్రికి రాత్రే రోడ్లమీద పడేస్తరా?

- అర్ధాంతరంగా తొలగిస్తే మా బతుకులు ఏం కావాలి?
- విద్యా సంవత్సరం మధ్యలో తీసేస్తే ఎక్కడికిపోవాలి?
- ఉత్తర్వులు రద్దుచేసి మమ్మల్ని విధుల్లోకి తీసుకోవాలి
- మూడు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి
- ఎస్సీ గురుకుల సొసైటీ ఎదుట పార్ట్‌టైం టీచర్ల ధర్నా
- సెక్రటరీ తీరుపై టీచర్ల ఆగ్రహం.. హెచ్చార్సీకి ఫిర్యాదు
- హరీశ్‌రావును కలిసి గోడు వెల్లబోసుకున్న సిబ్బంది › 12
- అప్పటికప్పుడే సీఎం రేవంత్‌కు హరీశ్ బహిరంగ లేఖ

## గురుకులాలను ధ్వంసం చేసే కుట్ర



- రేవంత్ పోకడతో దళిత పిల్లలే సమిధలు
- 2,000 మంది గెస్ట్ ఫ్యాకల్టీలు రోడ్డుపాలు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు చదువుకోవద్దా?
- బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ › 12

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు పింఛన్ బంద్

- బిల్లుకు హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఆమోదం
- ఫిరాయింపులపై సుఖు సర్కారు కఠిన వైఖరి
- పలు రాష్ట్రాల్లో మాత్రం ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్

సిమ్లా, సెప్టెంబర్ 4: ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీలోకి ఫిరాయించి అనర్హత వేటుకు గురైన ఎమ్మెల్యేలకు పింఛన్ ఇవ్వొద్దని హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటుకు గురైన ఎమ్మెల్యేలు అందరికీ ఇది వర్తిస్తుంది. ఫిబ్రవరిలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి కాకుండా బీజేపీ అభ్యర్థికి ఓటు వేశారనే కారణంతో హిమాచల్‌ప్రదేశ్‌లో ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడింది. తర్వాత జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో ఈ ఆరుగురిలో ఇద్దరు మళ్లీ గెలవగా, నలుగురు ఓడిపోయారు. వీరి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్లు రాకుండా ఈ బిల్లును తీసుకొచ్చింది. పార్టీ ఫిరాయింపులపై కాంగ్రెస్ పార్టీ ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకంగా వ్యవహరిస్తున్నది. హిమాచల్‌ప్రదేశ్‌లో తమ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు బీజేపీకి ఓటు వేశారని › 7వ పేజీలో

# అమెరికాలో ముగ్గురు హైదరాబాదీల మృతి

- డల్లాస్‌లో కారును ఢీకొన్న ట్రక్కు › 7
- గుర్తుపట్టలేనంతగా కాలిపోయిన మృతదేహాలు